
మొట్టమొదటిసారిగా గుంటూరులో లెక్చరర్‌గా చేరిన రోజులు. నెల తిరగకముందే మంచి పేరు తెచ్చుకున్నానన్నారు. మునగచెట్టును ఎక్కిస్తున్నారేమోనని భయం వేసింది. సాయంత్రం గదిలో కూచొని ఏవో వ్రాతలు, చదువులతో కాలం గడుపుతున్నా, నెల దాటగానే నా గదికి పది పన్నెండు మంది విద్యార్థులు వచ్చేవారు. అనేక విషయాలమీద స్వేచ్ఛగా చర్చించేవాళ్ళము. వారిలో ఆనంద్ అనే కుర్రవాడు ఆకర్షించాడు. సౌమ్యుడు, మితభాషి. అందరూ వెళ్ళిన తర్వాత కాసేపు వుండి



# వాసంతి

లేచేవాడు. జనవరిలో చేరడంతో కోర్సులు త్వరగా ముగించవలసివచ్చింది.

ఏడాది సిలబస్‌ను మూడు నెలల్లో చేయక తప్పలేదు. పరీక్షలు కాగానే మా ఊరు వెళ్ళి సెలవులు పూర్తికాకముందే గుంటూరు వచ్చాను. ఆ రోజే ఫలితాలు వచ్చినై. ఆనంద్ ఏ క్లాసులో వచ్చాడో కనుక్కుందామని బయలుదేరాను. వంద గజాల దూరంలో మోహన్రావు మందులుకొట్టు మంచి వెళ్తున్న ఆనందరావు కన్పించాడు. షాప్ దగ్గరకు చేరి అడిగాను.

"ఆనంద్ వచ్చాడండి. మీరు తెమ్మన్నారని నిద్ర మాత్రలు తీసికెళ్ళాడు."

"నే పంపనిదే."

"మీతో తిరుగుతున్నాడు గదా అని మీరే పంపించారని... ఇక వినలేదు. భయమేసింది. దారిలో తెలిసిన డాక్టర్‌తో నా

## పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి

అనుమానాన్ని చెప్పి వెంట తీసికెళ్ళాను. మమ్మల్ని చూసి కమలాకరంగారు గాభరాపడ్డారు. ఆనంద్ దగ్గరకు తీసి కెళ్ళమని చెప్పాను. భయంతో, ఆదుర్దాతో తీసికెళ్ళాడు. అప్పటికే మింగాడు మాత్రలను. వెంటనే చికిత్స ప్రారంభ మైంది. వమనాదులతో కొంత సేపటికి స్పృహలోకి వచ్చిన ఆనంద్ సిగ్గుతో కుంచించుకుపోయాడు. నాకు కోపం

వచ్చింది.

ఆనంద్, నీ అదృష్టం బాగుండి మోహ్రనావు కొట్టు నుంచి రావడం చూశాను. ఆయన చెప్పగానే నా పేరును దుర్వినియోగం చేసినా ఏమైందో ఊహించాను. ఎందుకు చేశావు?

క్షమించండి మేష్టారూ. పరీక్ష పోయింది.

పోలేదు. నాకు తెలుసు.

నిజంగా పోయిందండి. విరక్తి కలిగింది.

నోర్ముయి. నే కనుక్కుంటా.

కమలాకరంగారు, ఆయన భార్య అర్థం చేసుకున్నారు. వాడి ప్రాణాలను కాపాడిన దేవునిగా గుర్తించారు. ఆనంద్‌కి కాపలాగా వారిని ఉంచి యూనివర్సిటీకి వెళ్ళాను, పేపర్లో వీడి నెంబర్ లేదు. అది పొరపాటున జరిగిందని, ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడైనాడని చెప్పి తప్పొప్పుల పట్టిక ఇచ్చారు. దానిని తీసుకొని ఆనంద్ దగ్గరకు చేరాను. చాలామంది వచ్చి పరామర్శించి పోతున్నారు. కమలాకరం గారికి ఆ కాగితాన్ని ఇచ్చాను. ఆనంద్ పారవశ్యంతో వేళ్ళు స్పృశించబోతుంటే ప్రక్కకు తప్పుకున్నా. అప్పుడు కాస్త తూలి చూచాను. ఒక దివ్య విగ్రహం. ఆనంద్ సంతోషంతో లేవబోయాడు. వారించాను. గదిలో వున్నవారిని పరిచయం చేశారు. నేను తూలిపడబోయిన చోట నిలుచుని ఉన్నది వాసంతి. కమలాకరంగారి అన్న కూతురట. ఆనందే చిరునవ్వుతో అన్నాడు.

మేష్టారూ, మా వాసంతిని చేసుకుంటే బంధువుల మౌతాము.

బంధుత్వం కన్నా గాఢమైన బంధమున్నదోయి మన మధ్య.

నా కోరికను మన్నించాలి.

ఆ అమ్మాయి అంగీకరించాలి. తలిదండ్రులు ఒప్పుకోవాలి. చాలా తతంగముందోయ్.

మీరు సరేనంటే...

క్రోధారుణ నేత్రాలతో వాసంతి వెళ్ళిపోయింది. క్రిందటి ఏడే ఎం.ఏ. చేసింది. కోల ముఖంతో గుండ్రని నేత్రాలు, చిన్న నోరు. చామన చాయ బాగానే వున్నది. కాని నాకు అత్యాశ లేదు.

ఏడాది నుంచి రామనాథంగారు వాసంతికి సంబంధాలు చూస్తున్నారు. కొన్ని ఆయనకు నచ్చితే పిల్లకు నచ్చలేదని, దానికి నచ్చితే ఆయనకు నచ్చలేదని ఆనంద్ చెప్పాడు. ఇద్దరకూ నచ్చినవి అందుబాటులో లేవు. చివరకు ఒక మంచి సంబంధం తెచ్చారు. ఏదో పరిశ్రమలో మేనేజర్‌గా పని చేస్తున్న నాగేంద్రం స్వరూపి. అంతా నిశ్చయమైందని అనుకున్నారు. మూడో రోజున కబురు చేశాడు నాగేంద్రం వేరే సంబంధం నిశ్చయించుకున్నామని. రామనాథంగారికి గుండెపోటు వచ్చింది. కాస్త కోలుకున్న తర్వాత తనకిష్టం లేకపోయినా తమ్ముని బలవంతంమీద వాసంతిని నాకిచ్చి చేశారు. ఆనంద్ ఆనందానికి అవధులు లేవు. వాసంతి మాత్రం వాడిన ముఖంతో కన్పించింది. అర్థం కాలేదు. కాలేజీలో కొత్తగా చేరిన చిరుద్యోగిని. ఆమె విలాసాలకు తగినంత డబ్బు లేనివాడినవే భావమున్నదేమో. తమ కుటుంబాన్ని నిలబెట్టిన అవతార పురుషునిగా భావించటం చేత కమలాకరంగారీపని చేయించారా? నాకు సిరి సంపద లున్నా నిరాడంబరత నలవరచుకొన్నాను. అది పెద్ద లోపమా?

శోభనం రాత్రి. వాసంతి వచ్చింది. మీద చేయివేసి దగ్గరకు తీసుకోవాలని అనుకున్నా. చెయ్యి విదిల్చింది.

నన్ను ముట్టుకోవద్దు.

ఎందుకని?

నా మనస్సు వేరొక చోట......

ఆయననే చేసుకోలేకపోయావా వాసంతీ.

ఆయనకు వివాహమైంది.

సరే నీకు ఎప్పుడు విడాకులు కావాలో చెప్పు. సంతకం పెడతా.

నన్ను ముట్టుకోవద్దు.

అంత నీచుడివి కాను.

తలగడ తీసుకొని క్రింద పడుకున్నా. వెంటనే అన్నది.

మంచంమీద పడుకోండి.

ఇది మీ ఇల్లు. ఇక్కడ నాకు స్థానం లేదు. మీరే మంచం మీద...

మీరు అని అంటున్నారు.

ఔను. మీరు పరాయి స్త్రీ. నేను క్రిందనే పడుకొంటాను.

నన్ను అభాసుపాలు చేయాలనా?

కాదు వాసంతీ దేవీ. నాకింతే.

ఎవరినైనా ప్రేమించారా?

ప్రేమించాను.

మరి, ఆమెనెందుకు చేసుకోలేదు?

చేసుకున్నా. కాని ఆమెకు నేనంటే ఇష్టం లేదంటారు.

నిజమే.

విడివిడిగా పడుకున్నాము. నా పక్క చాపమీద. దుఃఖం లేదు. సంతోషం లేదు. చివరికన్నాను.




వాసంతీ, మా ఇంటికి వస్తావా?

నా సమ్మతి లేకుండా నన్ను తాకకూడదు.

నామీద నమ్మకం లేదా దేవీ.

ఉన్నది. ఐనా చెప్తున్నా.

మా అమ్మకు మనశ్శాంతి కలగజేయమని నా ప్రార్థన.

తప్పకుండా చేస్తాను.

ఒక షరతు.

ఏమిటది?

నా వంట నే చేసుకుంటా.

మరి నేనెందుకు?

అమ్మ బాధపడితే సహించలేను. ఉద్యోగం చేసి మీ డబ్బు మీరు సంపాదించుకోవచ్చు.

అమ్మ పదిరోజులుండి అన్నీ సమకూర్చి వెళ్ళిపోయింది. ఎవరి వంట వారిది. ఆవిడను రైలెక్కించి ఇంటికి వచ్చి స్టౌ వెలిగించాను.

ఈ రాత్రికి మీ అమ్మగారు వంట చేసిపెట్టారు.

మా అమ్మ మీకు అత్త కాదుగా.

ఏమిటా మాటలు?

వాసంతీ దేవీ!

వెళ్ళిపోయింది. వేర్వేరు గదులలో ఉంటున్నాము. నా వాసంతికి కూడా మా కాలేజీలోనే ఉద్యోగం వచ్చింది. ఎంతో అన్యోన్యతగా ఉన్న దంపతుల మాదిరిగా మెలుగుతున్నాం. ఆనంద్ మాత్రం గ్రహించగలిగాడు. ఒకనాడు సాయంత్రం నే వచ్చేసరికి ఆనంద్ గొంతు వినిపించింది.

అక్కా! బావ దేవుడే. ఆయన్ను

నేనేం చేయలేదురా.

అర్థం చేసుకున్నానక్కా. ఆయన విలువ నీకు తెలియదే.

నీకు తెలిసిందిగా.

నువ్వెవరో తెలియకముందే నా ప్రాణం కాపాడాడు.

ఒక శిష్యుడికి చేసిన ఉపకారమేగా!

కాదక్కా. ఆయన నిస్వార్థ జీవి. కొన్ని లక్షలకు వారసుడు. అంతకు మించిన హృదయముంది.

నా కనవసరం.

నాగేంద్రంగాడేగా నీ హృదయంలో. వాడి భార్య నడుగు.

అదృష్టవంతురాలు.

రెండుసార్లు ఆత్మహత్యకు పాల్పడ్డది.

నీలాగా.

కాదు. భగవంతుడు బావ రూపంలో వచ్చి నన్ను కాపాడాడు. అందుకే నాగేంద్రాని నీ విషయం...

ఏం చెప్పావురా?

నీ నడత మంచిది కాదని చెప్పానులే. బావ దగ్గరే సుఖపడతావని చేశా.

ఛీ, వెధవా. వెళ్ళిపో.

పోతానులే. గుర్తుంచుకో, బావ దేవుడు.

ఆయన కాళ్ళమీద పడు.

వచ్చాడు కన్నీటితో నా కాళ్ళను అభిషేకించాడు. లేవనెత్తి గుండెలకు హత్తుకున్నా.

ఆనంద్, మీ అక్కగారికి చెప్పు. విడాకులిస్తా.

బావా, ఏమిటా మాటలు?

ఆనంద్, మీ అక్కగారికి నే తగను. ఆమె కోరినవాడినే చేసుకోమను.

వీలులేదు బావా.

ఎంత కాలం?

జవాబు లేదు. భోజనానికి పిలిచింది. వాడు తినలేదు. నే వండుకున్న అన్నం వడ్డించగానే ఆవురావురుమంటూ తింటూ వెళ్ళిపోయాడు. తర్వాత ఎప్పుడు వచ్చినా అక్కతో

మాట్లాడలేదు. నేనెంత చెప్పినా వినలేదు. నా చేతి వంట వాడికలవాటైంది. ౩౹లోగా మామగారు స్వగ్రామం చేరారు. ఆయన ఒక సాయంత్రం వచ్చారు. ఆ రాత్రికి స్నేహితుల ఇంటికి భోజనానికి వెళ్తున్నానని చెప్పి రాత్రి పదింటికి వచ్చాను. వాసంతి అడిగింది.

మీరు భోజనం చేయలేదుగదూ, రండి.

ఆకలి లేదు.

నా చేతి వంట!

తినలేను వాసంతిగారూ.

గారూ ఎందుకు? నాన్న బాధపడతారు.

పడనీ. ఆయనకిష్టంలేదు. నీకిష్టంలేదు. ఆనంద్ తండ్రి మంచి ఉద్దేశంతోనే చేశారు. కాని......

రేపుదయమైనా నా చేతివంట......

తినను.

నాన్న ఏమనుకుంటారు?

ఆయన బాధపడకుండా మెలగుతాగా.

ఉదయం తొమ్మిదింటికే పనులున్నవని బయలుదేరి పోయినా. దగ్గరిలో ఆనంద్, నా పినతల్లి ఉన్నారు. శ్యామల పిన్నికి ఆనందే అంతా చెప్పినట్లున్నాడు. ఆమె చాలా బాధ పడింది. ఏదైనా మార్గం చూపించమని ఆమెను వేడుకున్నా. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి మామగారు లేరు. స్నానం చేసి వండుకుని తిన్నాను. మా మధ్య పొడి మాటలుకూడా కరువైనవి. వారం రోజులు గడచిన్నాక ఒక ఉదయం లేవలేక పోయినా. కాఫీ పెట్టుకొని తాగితే ఓపిక వస్తుంది. కాని లేచే ఓపిక లేదు. అభిమానం చంపుకుని వాసంతిని పిలిచి కాస్త కాఫీ ఇమ్మన్నా. బద్ధకంగా ఆవలిస్తూ అన్నది.

మధ్యలో అలవాట్లను మార్చుకుంటే ప్రమాదం.

మీ జోలికి రానులెండి. మీరు లేచినాక మా శ్యామల పిన్నికి కబురుచేయగలరా?

ఆవిడెందుకు పానకంలో పుడకలాగా?

పోనీ ఆనంద్‌ని పిలుస్తారా?

వాడికీ, నాకూ మాటలు లేకుండా చేశారుగా!

సరే నిద్రపొండి......

గోడని, తలుపులను ఆసరా చేసుకొని ఎలాగో దంతధావన చేసి స్టౌ వెలిగించి నీళ్ళు పడేశాను. ఒళ్ళు కాలిపోతున్నది. డైనింగ్ టేబిల్‌మీద తలపెట్టుకుని పడుకున్నా. వాసంతి వచ్చేదాకా స్పృహ లేదు.

నీళ్ళు ఇగిరిపోయినై. కాఫీ త్రాగలేదా?

పిచ్చి చూపులతో వాసంతిని చూశాను. దగ్గరకు రాబోతే వారించాను.

గిన్నె కాలుతున్నది.

నా మనస్సు కూడా.

ఏమిటీ వేషం.

లేవబోయి పడిపోయాను. స్పృహ వచ్చేసరికి నా గదిలో నా మంచంమీద ఉన్నా. గుడ్డలో నీరు కుక్కుకుని దగ్గర కూర్చొని నా గుండెలను నిమురుతున్న వాసంతి కన్పించింది.

వాసంతీ దేవీ, నన్ను తాకి మైలపడ్డారు. స్నానం చేయండి.

౩౹ కాఫీ తీసుకోండి.

వద్దు. శ్యామల పిన్ని, ఆనంద్......

నేనివ్వకూడదా? మీకు జ్వరం......

పిన్నికి కబురు......

పిన్నీ, పిన్నీ. నేనేమీకానా?

కారు. కాలేరు.

జ్వరమని చెప్తే కాఫీ ఇచ్చేదానివిగా......

మీకా శ్రమ వద్దులెండి. శ్యామల పిన్నిని గాని, ఆనంద్‌ని గాని......



చిత్రం: లక్ష్మీచంద్రశేఖర్

## సుందర స్వప్నంగా

గుత్తులు గుత్తులుగా
పువ్వులు గుత్తులుగా
నవ్వులు నవ్వులుగా
శ్రావ్యంగా సవ్వడి చేసే
ప్రియురాలి పకపక నవ్వులుగా
సుందరం సుందరంగా
ఫలించిన సుందర స్వప్నంగా
అనుభూతి అనుభూతిగా
దివ్యానుభూతిగా
మదిని ఉప్పొంగించే
మధురమైన ఘజల్ ఘజల్‌గా
తటాకంలో వెయ్యి రేకులుగా విరిసిన
పద్మంలా పద్మంలా
లాస్యంతో నేత్రోత్సవం చేస్తూ
పింఛం విప్పిన మయూరంలా
మయూరంలా
షాండిలియర్
వెన్నెల జ్ఞాపకంగా...

\- కొడిమెల శ్రీరామమూర్తి

కబురు చేశాను. ౩౹ కాఫీ తీసుకోండి.

వద్దు వాసంతిగారూ.

నా ఆత్మీయులు వచ్చారు. ఆనంద్ తర్వాత చెప్పాడు. నే తాగిన కాఫీని వాసంతి చేసిందని. వారం రోజులు సెలవు కాగితం ఆనంద్ తీసికెళ్ళాడు. నాకు తెలుసు, వాసంతికి కోపం వస్తుందని. ఆ సాయంత్రం కంటికి రెప్పలా అన్నం తినకుండా శ్యామలపిన్ని, ఆనంద్ నా దగ్గరే వున్నారు. ఏమో వాగాను. పిన్ని ఏదో వ్రాసి సంతకం చేయించింది. కమలా కరంగారు ఒకటే హడావిడి. ఆయనకు కూతురుంటే నా జన్మ ధన్యమయేది అన్నారు. కాని విధి విలాసం. ఆ రాత్రి ఎనిమిదింటికి వాసంతి వచ్చింది.

జ్వరం తగ్గిందా?

నాకేం తెలుస్తుంది?

అప్పుడే జ్వరము తగిలిందని చెపితే......

బాగుండేది. కాని మీరు నన్ను ద్వేషించారు. ఎలా చెప్పగలను? అందుకే ౩౹ కాగితాలు తీసుకోండి.

చదివింది. చించిపారేసింది. ఆత్మాభిమానం ఎక్కువైంది. వేరే చూపించాను.

వాసంతిగారూ. మనం మసలలేము. మన మూలకంగా నాలుగు కుటుంబాలు బాధపడడం సహించలేము. ఇది చూడండి.

అంతా నాకే వ్రాశారేమిటి?

నాకొక పూట అన్నం దొరకకపోదు. అది చాలు.

రెండవ పూట?

ఆనంద్ సంపాదిస్తాడు. లేకపోతే మా శ్యామల పిన్ని నన్ను పెంచుకుంటుంది.

మళ్ళీ వివాహం చేసుకుంటారా?

లేదు. జన్మకొకటే శివరాత్రి. మిమ్మల్ని ప్రేమించాను. మీరు తిరస్కరించారు. అది చాలు.

నాగేంద్రాన్ని మరచిపోలేకుండాడున్నాను. కాని మీరానాడు జ్వరమని చెపితే కాఫీ ఇచ్చేదాన్నిగా.

వాసంతిగారూ, మీకున్న ఆత్మాభిమానం నాకూ ఉంది.

౩౹నాడన్నా నా వంట తింటారా?

ఆనంద్‌ని అడుగు. లేకపోతే మా పిన్ని నడుగు.

నేను పనికిరానా?

ఆనంద్‌ని అడగండి.

అండీ అని అనవద్దు.

ఏం చేయను. వాసంతీదేవి!

నా మీదకు రాబోయింది. తప్పించుకోవాలని లేచి క్రింద పడిపోయాను. అప్పుడు పిన్ని, ఆనంద్ వచ్చి లేవనెత్తారు. ఆ సాయంత్రం మామగారు వచ్చారు. మాది ఆదర్శ దాంపత్య మని చూపటానికి యత్నించాను. విఫలమైందని ఆయన గుర్తించారో, లేదో. వాసంతి వస్తే పిన్నినో, ఆనంద్‌నో పిలిచే వాడిని. ఆ సాయంత్రం నారాయణ వచ్చాడు. వాసంతిని నాగేంద్రానికివ్వకుండా, తనకూతురునే వాడికిచ్చిన ఘనుడు.

రామనాథం, నీ నదృష్టవంతుడివి.

ఏ మదృష్టమయ్యా.


కమలని నాగేంద్రానికిచ్చాను. నీమీద నేరం పెట్టి చేశాను. ఇప్పుడేమైంది? భార్యమీద అనుమానం. పనిమనిషి వుంటే మరో ప్రియుడికి కబురు చేస్తుందని మాన్పించాడు.

సుఖంగా ఉన్నారా?

అలా ఐతే నాకేం బాధ. తలుపుకి తాళం వేసి వెళ్తాడు. వచ్చి ఎవరో వచ్చారని కొడుతున్నాడు.

మధ్యలో వాసంతి కలుగజేసుకొని నాగేంద్ర అలాంటి వాడు కాదన్నది. కాని నారాయణ దాని మాటలను తుంచే శాడు.

వాసంతీ, వాడిని అనుమాన పిశాచం పట్టుకొంది. వాడు లేనప్పుడు తన బాధలను వివరిస్తూ ప్రక్క భాగంలోకి కాగితం విసిరితే వాళ్ళు నాకు పంపించారు. నా పిల్ల మాటను నమ్మ వద్దంటావా? వాసంతి మాట్లాడలేదు. ఆ రాత్రి నా దగ్గరకు వచ్చింది. శ్యామల పిన్ని నా దగ్గర ఉన్నది. రాజీ ప్రయత్నాలు




జరుపుతున్నదట. వద్దని చెపుతుండగా వాసంతి వచ్చింది. పిన్ని వెళ్ళిపోగానే నా దగ్గర చేరింది. కాని వాసంతికి మాటిచ్చాను. గుర్తు చేశాను.

వాసంతీ దేవీ, నన్ను తాకవద్దు.

మీరు నా భర్త.

అంతా నైపోయింది. మీకు స్వేచ్ఛ.

నన్ను మన్నించరూ?

భగవంతుడొక్కడే మన్నించేవాడు.

ఈ రాత్రి నా వంట......

తినలేను.

ఎంతకాలమీ పగ?

మీరే అన్నారు. వద్దు... రావద్దు. కమల వచ్చినట్లున్నది.

రానీయండి. నాన్నగారు మీ పిన్నితో......

అన్నీ మాట్లాడుకున్నారు. నేనిన్నాళ్ళుగా దాచిన కాగితాలను పిన్ని ఆయనకిచ్చింది. రేపే మీ ప్రయాణం.

మళ్ళీ జ్వరం వస్తే?

క్రితంసారి వచ్చినట్లుగానే పిన్ని, ఆనంద్......

నా అవసరం లేదా?

పోగొట్టుకున్నాను.

నా మీద పడిపోయింది. కాని అతి ప్రయత్నంమీద దూరంగా జరిగాను. ఆ సమయంలో కమల వచ్చింది. వాసంతి లేచి పరామర్శించింది.

కమలా, నీ కాపరం......

తెల్లవారింది.

ఏమైంది?

అనుమానంతో నా శరీర మెలా కాల్చాడో చూడు.

నేనున్నానని కూడా గమనించకుండా శరీరాన్ని చూపించింది. బొబ్బలు లేని భాగం లేదు. కన్నీరాగలేదు వాసంతికి.

కమలా, ఇదంతా ఏమిటి?

అనుమానంతో హింసించాడు. వాళ్ళ అన్నయ్యకు కబురు చేశాను. ఆయన రాకతో మరీ రెచ్చిపోయాడు. ఇవాళ మీ నాన్న, మా నాన్న రాకపోతే నా శవం కన్పించేది రేపు.

నాగేంద్ర అంతటి క్రూరుడైనాడా?

అంతకు మించిన క్రూరులు లేరు నాసంతీ.

నేను ననివున్నదని లేచాను. భోజనం చేసి పొమ్మన్నది వాసంతి. నని వున్నదని శ్యామల పిన్ని దగ్గరకు పోయి అన్నం తిని వచ్చాను. ఆ రాత్రి నా గదిలోకి పోయి పడుకున్నా. వాసంతి వచ్చింది.

భోజనానికి లేవండి.

శ్యామల పిన్ని పిడికెడన్నం పెట్టిందిలే.

నాన్నగారికి నామీద కోపం వచ్చిందండీ.

మా పిన్ని ఏమన్నా అన్నదా?

అన్నారు.

పిన్ని తరువాత క్షమాపణ చెప్పుకుంటున్నా. క్షమించు




కళాకారులకు అపూర్వ అవకాశము

[పోటీలు]

# కళామందిర్

(రిజిష్టర్డ) -నెల్లూరు

39 ఉచిత ప్రదర్శనలను నిర్వహించిన లలితకళాసంస్థ "కళామందిర్ కల్చరల్ అసోసియేషన్ (రిజిష్టర్డు)" నెల్లూరువారు సమర్పించు, 40వకార్యక్రమము "రాష్ట్ర స్థాయిలో గొప్ప పౌరాణిక, ఏకపాత్ర, ఫ్యాన్సీ డ్రస్, న్యాసరచన సప్తాహ పోటీలు" తేదీ: 3-1-88 నుండి, తేదీ: 9-1-88 వరకు 7 రోజులు నెల్లూరు టౌనుహాలు నందు, వైభవోపేతముగా నిర్వహించబడును. రూ. 10,000/- (పదివేల రూపాయిలు) నగదు, 20 షీల్డ్సు, పోటీలలో

పాల్గొన్నవారి అందరికి సర్టిఫికెట్స్, భోజన వసతులు కల్పించబడును. వివరములకు
టి. దాశరథి (ఇంజనీరు), కళామందిర్ వ్యవస్థాపక అధ్యక్షులు, పొట్టి శ్రీరాములు
బొమ్మ దగ్గర, మూలాపేట, నెల్లూరు-3 అను చిరునామాకు సంప్రదించ ప్రార్థన.

వాసంతీ.

ఆనంద్ వచ్చాడా?

రాలేదు. వాడు కావాలా?

కావాలి. రేపే మా ప్రయాణం. మీ ప్రయాణం కూడా.

ఎక్కడకు?

గయకు.

మనం కలుసుకోమా?

మీ మనస్సువడగండి.

పడుకున్నా. నా ప్రక్కనే పడుకున్నది. దగ్గరకు తీసుకోవాలని చూచింది. నేను రానీయలేదు. దుఃఖంతో కుమిలిపోతుండగా ఆనంద్ గొంతు వినిపించింది. వెళ్ళి పిలుచుకొచ్చాను. నా పక్కమీద వాసంతి వుండడం చూచి ఆశ్చర్యపోయాడు.

అక్కా, బావ దేవుడని గుర్తించావు. నాకదే ఆనందం.

కాని, ఆయన నన్ను గుర్తించలేదు.

నీకు మాటిచ్చారుగా. అందుకని.

ఆ మాట తీసేసుకున్నా. ఈ రాత్రి కూడా నా వంట......

తినరు.

ఎందుకని?

బావనే అడుగు.

నాకు చెప్పటం లేదు.

మర్నాడు వాసంతిని తీసుకొని మామగారు వెళ్ళిపోయినారు. పెన్ని ధైర్యం చెప్పింది. ఆనంద్ వచ్చి నా చేత అన్నం తినిపిస్తున్నాడు. మూడు రోజులైంది వాసంతి వెళ్ళి. అన్నం వండుకున్నా. తినబుద్ధి పుట్టలేదు. కాలేజీ నుంచి తిరిగి ఐదింటికి వచ్చాను. ఐదు నిమిషాలలో వాసంతి తన పెట్టె, బెడ్డింగుతో ప్రవేశించింది. అప్పుడే స్నానం చేసివచ్చి చూచి ఆశ్చర్యపోయాను. లోపలకు వెళ్ళి నా ఎదుటకు వచ్చింది. నా మోకాళ్ళమీద తల ఆనించింది. తప్పించుకోలేకపోయాను.

మీరివాళ అన్నం తినలేదు గదూ?

ఎందుకు వచ్చిందా అనుమానం?

గిన్నె నిండుగా ఉన్నది.

పెన్ని రాలేదు, ఆనంద్ రాలేదు.

అన్నం తినకుండా ఏం సాధిద్దామని.

నిగ్రహం వాసంతీదేవీ!

అలా పిలవద్దు.

ఏమని పిలవాలి మిమ్మల్ని?

అదుగో ఆ మాటే వద్దంటున్నా. మీ భార్యను అలా పిలుస్తారా?

నాకు భార్య......

ఉన్నదండీ. అమ్మవేసిన ఓవాట్లు, ఆనంద్ కోపము నన్ను మార్చివేసినై.

నేను కాదన్నమాట.

మీరు మాట నిలబెట్టుకున్నారు. ఇప్పటికి నా కళ్ళు......

మూతలు విడిపడలేదా?

నా నోరు మూసింది. గట్టిగా ఆశ్లేషణం చేసింది. వారించి, తప్పుకున్నా.

నా మీద కోపం......

ఎప్పుడూ లేదు వాసంతీ దేవీ.

అదుగో, దేవీ అని పిలవద్దు.

నీవు కోరినవాడిని చేసుకో. నా అభ్యంతరం లేదు.

మీరే నేను కోరినవారని తెలుసుకొని వచ్చాను. ఆనంద్...

ఏడీ?

వాడే కావాలని నన్ను మీకిచ్చి చేయించాడు.

వాడిమీద మీ కోపం?

మీ అని అనకండి. వాడే కావాలని నాకు వచ్చిన అన్ని సంబంధాలను చెడగొట్టాడు.

నే చెప్పలేదుగా.

చెప్పలేదు. గురువుకు తగ్గ శిష్యుడు.

ఇక ఏం చేయదలచారు?

అదుగో అలా అనవద్దు. మీ భార్యను. లేవండి భోజనం. నా వంట తింటావా? వాసంతికా కుసుమవల్లరి సన్నిభాంగే. నన్ను మనసారా స్వీకరించరూ? కవిత్వం మానేసి చెప్పండి. 'ఎప్పుడో స్వీకరించా. కాని నువ్వే దూరం చేసుకున్నావు. ఇప్పుడు దూరం లేదండీ. కుసుమవల్లరినా?

లేచి స్నానం చేసి వంట చేసింది. ఇద్దరం భోజనం చేశాము. తృప్తిగా కన్పించింది వాసంతి. ఆ రాత్రి మా తొలి రాత్రి. వాసంతిలో దాగివున్న ప్రేమ, అనురాగం నన్ను ఏవో లోకాలకు తీసికొనిపోయినై. నా చేతులలో ప్రేమమయి వాసంతి. మర్నాడు ఆనంద్ వచ్చి అక్కగార్ని అనురాగంతో పరామర్శించాడు. వాసంతి తనువు పులకరించింది.

ఆనంద్ నువ్వేరా నా సంసారాన్ని కాపాడావు.

నాదేముందక్కా అంతా దేవుడుగా ఉన్న బావే.

ఆయున్ను దేవుండంటే......

నీవు దేవతవు. బావ అన్నాడుగా.

ఏమని?

వాసంతికా కుసుమవల్లరి సన్నిభాంగివట.


దీపావళి శుభాకాంక్షలతో

Indane
MODERN COOKING

SRI BALAJI AGENCY

INDANE DISTRIBUTORS

9/724-3, N.S.C. Bose Road,

Subedarpet, NELLORE – 524 001 (A.P)

Phone. 6012

Prop. D.SURENDRA